ప్రజాశక్తి
శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రైతులకు తీవ్ర నష్టం

ఆదుకోకుంటే మరింత అప్పుల ఊబిలోకి - పశువులకు మేతా దొరక్క అవస్థ - పొలాల్లో రైతు, కౌలురైతు సంఘాలు, సిపిఎం నాయకుల పరిశీలన - సత్వర సాయం కోసం డిమాండ్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్, క్రోసూరు

అధిక వర్షాలు, కృష్ణా నది ఉధృతి కారణంగా దెబ్బతిన్న తాడేపల్లి మండలంలోని చిర్రావూరులోని పొలాలు, క్రోసూరు మండలంలోని పొలాలను రైతు సంఘం, కౌలురైతు సంఘం, సిపిఎం నాయకులు గురువారం పరిశీలించారు. రైతులు, కౌలురైతులు, పాడిరైతులతో మాట్లాడి వారికి జరిగిన నష్టాల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం చిర్రావూరులో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ లంక పొలాల రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని, పసుపు, అరటి, కంద వంటి పంటలు పూర్తిగా నీట మునిగాయని చెప్పారు. బాధిత రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి దాపురించిందన్నారు. పాడి రైతులూ తీవ్రంగా దెబ్బతిన్నారని, పశువులకు మేత లేకుండా పోయిందని చెప్పారు. వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు పంట నష్టపరిహారం, పశువులకు ఉచితంగా దాణా, మేతను అందించాలని డిమాండ్ చేశారు.

క్రోసూరు మండలంలో దెబ్బతిన్న పత్తిపైరును పరిశీలిస్తున్న సిపిఎం, కౌలురైతు సంఘం నాయకులు

చిర్రావూరులో లంక పొలాల్లో రైతు సంఘం నాయకుల పరిశీలన

సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ చిర్రావూరులో పశుసంపద ఎక్కువగా ఉందని, వ్యవసాయంతో పాటు, పాడి పశువుల పెంపకంతో ఇక్కడ ప్రధాన జీవనాధారమని అన్నారు. ప్రతి సంవత్సరం కృష్ణా నదికి ఎగువ నుండి వరదలు వస్తున్న క్రమంలో లంక పొలాలన్నీ పూర్తిగా నీట మునుగుతున్నాయని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పసుపు పంటైతే ఎకరాకు రూ.లక్ష, మంగాణి పంటలకు రూ.30 వేల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. పరిశీలనలో నాయకులు వీరాస్వామి, బక్కిరెడ్డి, బి.గోపాలరావు, ఎం.పాములు, ఎం.సుహాస్, డి.వేణు, పి.సుబ్బారావు పాల్గొన్నారు.

సత్వరమే నష్ట అంచనాలు

ముంపు పొలాలను అధికారులు సత్వరమే పరిశీలించి

2లో

సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీలు ఏసురత్నం, లక్ష్మణరావు, ఎమ్మెల్యే మాధవి

ఉపాధ్యాయులు వేసే పునాదే పిల్లల భవిష్యత్

మరింత అంకిత భావంతో పనిచేయాలి - గురుపూజోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులను ఉత్తమ భావిపౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. గురువారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవాలకు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అధ్యక్షత వహించారు. హెనీక్రిస్టినాతోపాటు ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, జిఎంసి డిప్యూటీ మేయర్ సజీల, పాఠశాల విద్య ఆర్‌జెడి బి.లింగేశ్వరరెడ్డి, డిఇఒ పి.శైలజ పాల్గొన్నారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి అతిథులు పూలమాలేసి నివాళులర్పించారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పిల్లల్లో ఉపాధ్యాయులు వేసే పునాదే వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని అన్నారు. పిల్లలు చేసే తప్పులను గుర్తించి వారి చేయి పట్టుకొని విద్యా బుద్ధులు నేర్పించాలన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశ విద్యా చరిత్రలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, సావిత్రిబాయి ఫూలేకి ప్రముఖ స్థానం ఉందన్నారు. రాధాకృష్ణన్ గొప్ప ప్రొఫెసర్ అని, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా సేవలు అందించారని గుర్తు చేశారు. సావిత్రిబాయిఫూలే మహిళా విద్య కోసం కృషి చేశారన్నారు. ఆమె జయంతిని జాతీయ మహిళా విద్యా దినోత్సవంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లల్లో 84 శాతం మంది బలహీనవర్గాల పిల్లలేనని, వారికి ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధించాలని, ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా వారిని సొంత పిల్లలుగా భావించి బోధన చేయాలని సూచించారు. ఏసురత్నం మాట్లాడుతూ డ్రాపౌట్ విద్యార్థిని అయిన తనను తిరిగి బడికి వచ్చే విధంగా, ఆటల్లో ప్రోత్సహించింది ఉపాధ్యాయులేనని తెలిపారు.

2లో

సిసి కెమెరాలో రికార్డయిన చోరీ దృశ్యం... పట్టుబడిన దుండగుల్లో ఒకరు

కారులో వచ్చి షాపులో చోరీ

- నగల దుకాణంలో రూ.40 లక్షల అభరణాలు దోపిడీ
- దుండగుల్లో ఒకర్ని పట్టుకున్న కెజిఎన్ యూత్ సభ్యులు

ప్రజాశక్తి - పొన్నూరు

ఖరీదైన కారులో వచ్చి జ్యువెలరీ షాపులో సుమారు రూ.40 లక్షల బంగారం, వెండి ఆభరణాలతో పాటు, రూ.30 వేలు దోచుకెళ్లిన సంఘటన పొన్నూరులో కలకలం రేపింది. జ్యువెలరీ షాపు నిర్వాహకులు అబ్దుల్ సలీం వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున స్థానిక తోటమ్మ తల్లి గుడి ఎదురు ఉన్న జువెలరీ షాపులో గుర్తు తెలియని దుండగులు కొందరు కారులో వచ్చి షాపు తాళాలు పలుగుతో పగలగొట్టారు. లోనికి ప్రవేశించి

2లో

ఇటీవల దాచేపల్లిలో దెబ్బతిన్న పైర్లను పరిశీలిస్తున్న అధికారులు

తేరుకుంటున్నా తొలగని భయం..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కొద్దిరోజులుగా భారీ వానలతో నీట మునిగిన పొలాలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి. బుధవారం నెమ్మదించిన వానలు గురువారం ఉదయం వరకు మోస్తరు జల్లులతో ఆగాయి. అయితే మరో అల్పపీడనం వెంటాడుతున్న నేపథ్యంలో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పటికే సాగులో ఉన్న 25 వేల ఎకరాల్లోని పైర్లు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని అంచనా. పంట దశలో ఉన్న పెసర, మినుము, ఖరీఫ్ ఆరంభంలో సాగు చేసిన పత్తి, కంది, కూరగాయల పొలాల్లో వర్షపు నీరు నిలిచింది. ఈ నీటిని సత్వరం బయటకు పంపితే నష్టాన్ని కొంతమేరకు తగ్గించుకోవచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. రాన్ను రెండ్రోజుల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు

2లో

100 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

డీలర్లు పరారీ - పోలీసుల అదుపులో డ్రైవర్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో 100 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న రెండు మినీ లారీలను పోలీసులు గురువారం పట్టుకున్నారు. నకరికల్లు మండలం కండ్లకుంట నుండి ఒక లారీ, పెదకూరపాడు నుండి మరొక లారీ బియ్యంతో రొంపిచర్ల మండలంలోని సుబ్బయ్యపాలెం హైవే నుండి బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం అడ్డరోడ్డు మీదుగా వినుకొండకు తరలిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు సుబ్బయ్యపాలెం వద్ద మాటువేసి పట్టుకున్నారు. వాహనాల్లోని రేషన్ డీలర్లు పరారవ్వగా డ్రైవర్లను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని, వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

విజయవాడ సింగ్ నగర్‌కు చెందిన ముంపు బాధితులు 1000 మందికి సరిపడా ఫ్రూట్స్, బ్రెడ్లు, వాటర్ బాటిల్స్, నిత్యవసరసరుకులను జిఎస్ఎం ఫ్రెండ్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ తరపున గట్టుపల్లి సుబ్రమణ్యం పంపిణీ చేశారు. ఈ విపత్కర పరిస్థితులలో మానవసేవ మాధవ సేవగా భావించి తమ వంతు సహాయంగా రూ.2 లక్షలు విలువ గల నిత్యావసరాలను అందజేసినట్లు తెలిపారు. పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సారథ్యంలో నిర్వహించారన్నారు. టిడిపి సీనియర్ నాయకులు కూచిపూడి, రవిశంకర్ మాట్లాడుతూ సాటివారికి సహాయం చేయుటలో ఎప్పుడూ ముందు వరుసలో ఉండే గట్టుపల్లి సుబ్రహ్మణ్యం వరద బాధిత కుటుంబాలకు ఆయన విశాల సహృదయానికి అభినందనలు అని కొనియాడారు.కార్యక్రమంలో జి .ఎస్.ఎం. ఫ్రెండ్స్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు కారుమూరి రాజేంద్ర, పొన్నెకంటి రమేష్ ,అలపాటి రామయ్య ,గట్టుపల్లి సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పూడికతీతకు అధికారుల హామీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని పెదవడ్లపూడిలో తూము పూడిక వలన పంట పొలాల్లో మూడు అడుగుల మేర నీరు నిలిచిపోయింది. సమస్య పరిష్కరించాలని రైతులు నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ ఇఇ మల్లికార్జునరావు గురువారం కాలువ కట్టను పరిశీలించారు. తూములో పేరుకు పోయిన పూడికను తీయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెదవడ్లపూడి నీటి సంఘాల మాజీ అధ్యక్షులు నాగల్ల రామకృష్ణ, తెలుగు రైతు గుంటూరు జిల్లా అధ్యక్షులు కలం రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రమేష్, రైతులు భీమినేని రాఘవయ్య, యామినేని సుధాకర్, కె శ్రీను ఆలూరు శేషారావు నాగేశ్వరరావు ప్రసన్న పాల్గొన్నారు.

చవితికి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

వినాయక చవితికి ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని ప్రత్తిపాడు ఎస్ఐ నాగేంద్ర హెచ్చరించారు. బొమ్మలు ఏర్పాటు చేయదల్చినవారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలన్నారు. డీజేలు, బాణాసంచాలకు అనుమతి లేదన్నారు.. వినాయకుని విగ్రహాలు నిమర్జనం చేసేటపుడు ట్రాఫిక్కుకు అంతరాయం లేకుండా రోడ్డుకు ఒక పక్కన పెట్టుకోవాలన్నారు. అతిక్రమించిన వారిపై చర్యలు చేపడుతామని హెచ్చరించారు.

ఎడ్ల పందేలు వాయిదా

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : పత్తిపాడులో ఈనెల 7న జరిగే ఒంగోలు జాతి వృషభరాజముల బలప్రదర్శన 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కమిటీ పెద్దలు పమిడి అంజయ చౌదరి, కాకాని సురేష్,గోగినేని వాసు తెలిపారు. వరద విపత్కర పరిస్థితుల్లో సంబరాలు చేసుకోవడం భావ్యం కాదని టిడిపి నాయకులు పెద్దలు అందరూ కలిసి కూర్చొని చర్చించి వాయిదా వేసినట్లు తెలిపారు.

ప్రమాద భరితంగా పిడుగురాళ్ల-పీలేరు వాగు బ్రిడ్జి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

భారీ వర్షాల వల్ల మండలంలోని కోనంకి గ్రామ సమీపంలో గల పీలేరు వాగుపై బ్రిడ్జి ప్రమాద భరితంగా మారింది. కోనంకి గ్రామనికి రాకపోకలు చేయాలంటే ఈ బ్రిడ్జిపై నుండి ప్రధాన రహదారి ఉండటంతో గ్రామ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వర్షాల వల్ల వాగు పొంగి బ్రిడ్జిపై నుండి నీళ్లు వెళ్లడంతో బ్రిడ్జిపై ఉన్న తారు, సిమెంట్ మెత్తం కొట్టుకొని పోయి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. బ్రిడ్జి క్రింద ఉన్న స్తంభాలు రెండు చోట్ల కుంగి ప్రమాదకరంగా ఉందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. 60 ఏళ్ల క్రితం ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగిందని, ఇప్పటి వరకూ చిన్నపాటి మరమ్మతులు చేస్తూ వచ్చినా ప్రస్తుతం బ్రిడ్జి పరిస్థితి దారుణంగా తయారైందని స్థానికులంటున్నారు. ఇదిలా ఉండగా భారీ వాహనాలు ఈ బ్రిడ్జిపై నుండి వెళ్లకూడదని అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం గమనార్హం. బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని ఎఇ యూసఫ్ తెలిపారు.

గీతాంజలి హైస్కూల్లో ఘనంగా టీచర్స్ డే

ప్రజాశక్తి - గుంటూరు : స్థానిక రామిరెడ్డి నగర్ లోని ఏటిగ్రహారం గీతాంజలి హైస్కూల్ లో గురువారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్కూల్ డైరెక్టర్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే వారికి ప్రపంచానికి పరిచయం చేసే వాళ్లే ఉపాధ్యాయులని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు.

ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సత్తెనపల్లి పట్టణ ఎస్ఐ ఎమ్.సంధ్యారాణి అన్నారు. గురువారం సత్తెనపల్లి పట్టణంలో వాహనాలు తనిఖీ చేశారు.

అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ మా'

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తెనాలి ఆధ్వర్యంలో గురువారం 'పోషణ్ మా' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 9వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో తల్లులతో నిర్వహించిన కార్యక్రమానికి సీడీపీవో సునీత హాజరయ్యారు. నందులపేట యుపిహెచ్సి వైద్యులు డాక్టర్ షేక్ బీబీ జాన్ మాట్లాడుతూ గర్భిణులు గర్భస్థ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, వాటి ఆవశ్యకతను వివరించారు. అంగన్వాడీల్లో పంపిణీ చేసే సంపూర్ణ పోషక ఆహారాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. సిడిపిఒ మాట్లాడుతూ పోషణ్ మా కార్యక్రమం సెప్టెంబర్ 30 వరకు కొనసాగుతుందన్నారు. ఆరురకాల థీమ్స్ తో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కే సౌజన్య శ్రీ, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రైతులకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

నష్ట అంచనాలు రూపొందించాలని, బాధిత రైతులకు పరిహారం ఇవ్వాలని సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఊటుకూరు, బయ్యవరం గ్రామాల్లో దెబ్బతిన్న పొలాలను నాయకులు గురువారం పరిశీలించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోనూ పత్తిరైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎకరాకు 20 వేల పరిహారం అందించాలని కోరారు. మళ్లీ వర్షాలు రానున్న నేపథ్యంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోకుంటే రైతులకు నష్టం మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. కౌలురైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడుతూ పత్తి సాగు చేసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఈ-క్రాప్ బుకింగ్ నమోదు పూర్తి చేయలేదని, పథకాలు, పరిహారం కౌల్దార్లకే దక్కేలా చూడాలని కోరారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం ఇస్తామన్న రూ.20 వేలను ఈ కష్టకాలంలోనే అందిస్తే రైతులకు ఎంతో చేయూతగా ఉంటుందన్నారు. పరిశీలనలో నాయకులు జి.మధుసూదన్‌రావు, బి.మందిరం పాల్గొన్నారు.

పత్తి, కందికి తీవ్ర నష్టం : రైతు సంఘం

వర్షాలతో పల్నాడు జిల్లాలో 25 వేల ఎకరాలకుపైగా పంటనష్టం వాటిల్లిందని, ఇందులో ఎక్కువ భాగం పత్తి, కంది పైర్లున్నాయని రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారన్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా రుణాలను పెంచి రైతులను ఆదుకోవాలని కోరారు. ముందే కౌలు చెల్లించి సాగు చేస్తున్న కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రామ స్థాయిలో పంటలను నష్టం అంచనా చేసి ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు మళ్లీ వ్యవసాయం చేసుకోవడానికి కావాల్సిన సహకారాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు.

ఉపాధ్యాయులు వేసే పునాదే పిల్లల భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

ఆటల్లో ప్రతిభ చూపటం వల్ల తాను స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించి నేడు ఉన్నతాధికారిగా, తర్వాత ప్రజా ప్రతినిధిగా ఎదిగానన్నారు. తన అభివృద్ధిలో ఉపాధ్యాయుల కృషే కీలకమన్నారు. ఆర్‌జెడి లింగేశ్వరరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎన్ని మార్పులొచ్చినా గురువు స్థానం మారలేదన్నారు. ఉపాధ్యాయులు నూతన విధానాలను అందిపుచ్చుకొని ముందుకెళ్లాలని సూచించారు. డిఇఒ శైలజ మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఉన్నతమైనదని, అన్ని రంగాలకూ నిపుణలను అందించేది ఉపాధ్యాయులేనని అన్నారు. సజీల, సమగ్ర శిక్ష ఎపిసి విజయలక్ష్మి మాట్లాడినానంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన వారిని, ఇటీవల క్రీడా ప్రతిభా పురస్కారాలు పొందిన పిఇటిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు, ఎంఇఒ ఖుద్దూస్, ఉర్దూ డిఐ ఎమ్‌డి ఖాసిం పాల్గొన్నారు.

తేరుకుంటున్నా తొలగని భయం..

(మొదటి పేజీ తరువాయి)

వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పొలాల్లో మందులేమీ పిచికారీ చేయొద్దని. తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు.

పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ముంపునకు గురైన పత్తిపైరు త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 లేదా 10 గ్రాముల యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. పిండి నల్లి సోకేందుకు అవకాశం ఉన్నందున ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా 2 మిల్లీ లీటర్ల ఫిప్రొనిల్ మందును లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి. నేల స్వభావం ద్వారా వ్యాప్తి చెందే ఎండు తెగులు నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సి-క్లోరైడ్ లేదా ఆల్టర్నేరియా ఆకు మచ్చ తెగులు కోసం 2.5 గ్రాముల కార్బెండజిమ్ ప్లస్ మ్యాంకోజెబ్ శిలీంధ్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేలా వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

వరిలో ఆకు తెగులు నివారణకు...

నీటి వనరులు ఉండి కాస్త ముందస్తుగా సాగు చేసిన వరి పంట ప్రస్తుతం దుబ్బు చేసే దశలో ఉంది. బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు 0.2 గ్రాములు ప్లాంటమైసిన్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి. కాండం కుళ్లు రావడానికి కూడా అవకాశం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో 2.5 గ్రాముల కార్బెండజిమ్ ప్లస్ మ్యాంకో జెబ్ శిలీంధ్రనాశక మందును లేదా ఒక మిల్లీ లీటర్లు వాలిడామైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. అగ్గి తెగులు గమనిస్తే 0.6 గ్రాముల ట్రైసైక్లోజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. రెండవ దఫా యూరియాని వేసుకో వడానికి అనుకూలమైన సమయం. బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించితే నత్రజని మోతాదుకు మించి ఉపయోగించకూడదు లేదా వేసుకోవడం వాయిదా వేసుకోవాలి.

మొక్కజొన్నలో కాండం కుళ్లు తెగులుకు అవకాశం

అధిక వర్షాల వల్ల నేలలో భాస్వరం లోపం ఏర్పడి పైరు ఉదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా, 15 కిలోల పోటాష్ వేసుకోవాలి. బ్యాక్టీరియా కాండంకుళ్లు తెగులు ఆశించే అవకాశం ఎక్కువ. నివారణ కొరకు బ్లీచింగ్ పౌడర్ 5 కిలోలు వేసుకోవాలి. కత్తెర పురుగునూ గమనిస్తూ అవసరమైతే 0.3 మిల్లీ లీటర్ల క్లోరైంటినిపోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కారులో వచ్చి షాపులో చోరీ

(మొదటి పేజీ తరువాయి)

షాపులోని 38 కిలోల వెండి, 20 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.30 వేలు నగదు తీసుకెళ్లారు. సమీపంలోని పట్టణ పోలీసులకు స్థానికులు సమాచారం అందించినా వారు అక్కడికి చేరుకోలేకపోయారు. ఇదే సమయంలో షరాఫ్ బజార్లో కేజీఎన్ యూత్ సభ్యులు వినాయకుని మండపం ఏర్పాటు పనులు చేస్తున్నారు. అయితే తోటమ్మ గుడి వద్ద కారు ఆపి కొందరు ఉండగా అనుమానంతో తోటమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి తోటమ్మ గుడి వద్దకు యువకులు చేరుకునే సరికి గమనించిన దుండగులు కారులో పరారయ్యారు. అక్కడికి వచ్చిన యూత్ సభ్యుల కారు మీదకు రావడానికి ప్రయత్నించి విఫలయత్నం చెందారు. దుండగుల్లో ఒకరు కారు ఎక్కలేకపోవడం, షరాబజార్ నుంచి వచ్చిన యువకులను చూసి పరుగులు తీయడంతో అతన్ని యువకులు వెంబడించి పట్టుకున్నారు. అనంతరం దేహశుద్ధి చేసి స్థానిక పట్టణ పోలీసులకు అప్పగించారు. జ్యువెలరీ షాపులో ఉన్న సీసీ ఫుటేజీ ద్వారా దుండగులను పోలీసులు గుర్తించారు. గుంటూరు నుంచి క్లూస్ టీంను రప్పించి దర్యాప్తు చేస్తున్నారు. దుండగులు రాష్ట్ర సరిహద్దు దాటకుండా అన్ని పోలీస్‌స్టేషన్లకు స్థానిక పోలీసులు సమాచారం అందించారు. ఈ క్రమంలో దుండగులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

అమరావతి మేజర్ పరిశీలన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అమరావతి మేజరును లింగంగుంట్ల ఎస్‌సి డి.వరలక్ష్మి గురువారం పరిశీలించారు. అబ్బూరు-గుడిపూడి మార్గంలో వున్న మైనర్ కాల్వను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇఇ ఎమ్.మురళీధర్, డిఇఇ హరికృష్ణ ఎఇలు డి.సుందర్రావు, చిరంజీవిరెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	47,089
మిర్చి ఎగుమతి	:	46,042
మిర్చి నిల్వ	:	24,587

మిర్చి ధరలు

	రూపాయలలో
334	7,500 - 16,000
నెం.5	8,000 - 14,500
273	8,500 - 12,800
341	8,000 - 15,000
4884	11,000 - 11,500
సూపర్ 10	15,000 - 15,000
	నాన్ ఎసి
తేజ	7,500 - 18,600
బడిగి	8,500 - 14,000
దేవనూరు డీలక్స్	8,500- 16,500
తాలుకాయలు	4,500 - 11,500
	ఎసి
తేజ	9,000 - 18,600
బడిగి	9,000 - 13,000
దేవనూరు డీలక్స్	9,700- 16,000
తాలుకాయలు	5,000 - 10,000

దుకాణంలో చోరీ

ప్రజాశక్తి - తాడికొండ

మండల పరిధిలోని అడ్డరోడ్డు వద్ద ఉన్న ఎలక్ట్రికల్ షాపులో ఎలక్ట్రికల్, ప్లంబింగ్ వస్తువులు సుమారు రూ.7.50 లక్షలతో పాటు రూ.1.08 లక్షల నగదును చోరీ సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు.. తాడికొండ అడ్డరోడ్డులో విజయగణపతి ఎలక్ట్రికల్ షాపును తాడికొండకు చెందిన తుమ్మల గోపిరెడ్డి నిర్వహిస్తున్నాడు. దుకాణంలో ధనేకుల గౌతమ్ చౌదరి పని చేస్తున్నాడు. రోజువారి మాదిరిగానే బుధవారం రాత్రి షాపునకు తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. గురవారం ఉదయం షాపు తీయగా షాపులో వస్తువులు, ఫైల్స్, పేపర్లు చిందరవందరగా పడి ఉన్నాయి. కౌంటర్ టేబుల్ తలుపులు పగలగొట్టి ఉండటంతో పాటు, బీరువా తలుపులు తీసి ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు లోపలకు చొరబడ్డారని నిర్ధారించుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు వెంటనే క్యూస్ టీముకు సమాచారం ఇవ్వటంతో ఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సీఐ. కే. వాసు తెలిపారు.

సిఎం సహాయ నిధికి రూ.5లక్షల విరాళం

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

తుఫాను బాధితుల సహాయార్థం మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పిలుపుమేరకు టిడిపి నియోజకవర్గ నాయకులు చిగురుపాటి సాంబశివరావు రూ.ఐదు లక్షలు చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గురువారం అందజేశారు. విజయవాడ కలెక్టరేట్లో సిఎం చంద్రబాబు నాయుడును కలసి చిగురుపాటి సాంబశివరావు తన సొంత గ్రామమైన గుడిపూడి గ్రామస్తులు టిడిపి నాయకులతో కలిసి తుఫాను సహాయార్థ నగదు చెక్కును అందజేశారు. దీంతోపాటు గుడిపూడి టిడిపి గ్రామ నాయకులు, లగడపాటి గజానన గద్దె అప్పారావు, గద్దె అచ్యుతరావు, కొనకంచి పుల్లారావు, గోపాలం తాతారావు బండారుపల్లి, సాంబశివరావు, గద్దె ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామస్తులు డ్వాక్రా మహిళలు దాదాపు రూ.ఆరు లక్షల విలువైన వస్తు సామాగ్రిని ముఖ్యమంత్రికి అందజేశారు.

సిఎం చేతికి చెక్కును అందజేస్తున్న నాయకులు

గుండెపోటుతో యువకుడు మృతి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

గుండెపోటుతో ముప్పాళ్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు షేక్ సులేమాన్(37) గురువారం మృతి చెందారు. రోజువారీ లాగే కట్టెలు కొట్టేందుకు పనికి వెళ్ళిన సులేమాన్ హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామంలో అందరితో కలుపుగోలుతనం,సేవాభావం కలిగిన వ్యక్తి కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సులేమాన్‌కు భార్య, కొడుకు ఉన్నారు.

పీలేరు వాగులో గల్లంతైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

మండలంలోని కోనంకి గ్రామ శివారులోని పీలేరువాగులో గల్లంతైన శీలం శ్రీనివాసారావు(45) గురువారం మృతి చెందినట్లు పోలీస్ అధికారులు గుర్తించారు. పట్టణ ఎస్ఐ మోహన్ వివరాల మేరకు గత రెండు రోజులకు ముందు కోనంకి గ్రామానికి చెందిన పుణ్యాల సాంబశివారెడ్డికి చెందిన పొలానికి పెట్టుకున్న మోటర్‌ను పిలేరు వాగులో నుండి తీసేందుకు వాగులోకి దిగిన శీలం శ్రీనివాసారావు మోటరు తీసిన అనంతరం వాగు ప్రవాహానికి కొట్టుకొని పోయి గల్లంతయ్యాడు. ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలతో పిలేరు వాగులో గాలించగా శ్రీనివాసారావు మృతదేహం లభ్యమయ్యింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు కోనంకి గ్రామంలో కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. మోటర్ పనులు చేస్తుండేవారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు.

లింక్ డాక్యుమెంట్ పోయినది

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణంలోని క్రిస్టియన్ పాలెం నివాసి అయిన డోర్ నెంబర్ 17-4-22, కుందా సత్యవతి w/o రాజేష్ యావన్మందికి తెలియజేయునది ఏమనగా కేసనపల్లి గ్రామ పరిధిలో గల భావన నగర్, ఫ్లాట్ నెంబర్ 12 ఖాళీ స్థలం లింక్ డాక్యుమెంట్‌లు No.9791/2014, 9780/2014 గల 13-8-2024 తేదీన క్రిస్టియన్ పాలెం నుంచి గుంటూరు రోడ్డుకు జిరాక్స్ నిమిత్తం రాగా కనపడకుండా పోయినాయి. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ కి తెలియజేయగలరు..

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు. -1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు. - బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె. -బ్లాక్ నెం.21, #21-241,1st ఫ్లోర్, రూరల్ పోలీస్‌స్టేషన్‌రోడ్, వినాయకుడి గుడి దగ్గర, చిలకలూరిపేట-522616. ఫోన్ :9100202258

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 360.87 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు :డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.

Mahesh-Cell : 80088 12798

బహిరంగ ప్రకటన

గుంటూరు సిటి, అనందపేట, పొన్నూరు రొడ్డు, కాపురస్తులైన షేక్ హుస్సేన్ సాహెబ్ గారి కుమారుడు అబ్దుల్ హకీమ్ సాహెబ్ గారి వద్ద నుండి సంజాయిషి పొంది యావన్మదికి తెలియజేయునది ఏమనగా

మా క్లయింట్ అయిన అబ్దుల్ హకీమ్ సాహెబ్ గారు సర్వే నెం. 58 మరియు 48 గా గల అంగలకుదురు గ్రామం నందు య. 1-00 సెంట్లు భూమిని కొల్లూరి సుబ్బరావు మరియు వగైరాల వద్ద నుంచి ది.21-08-1995 మరియు 18-10-1995 తేదిన కొనుగోలు చేసి తెనాలి సబ్ రిజిష్టారు వారి కార్యాలయం నుందు ద.నెంలు . 2749/1995 మరియు 3125/1995 లు గా రిజిష్టారు పొందియున్నారు. మా క్లయింట్ అయిన అబ్దుల్ హకీమ్ సాహెబ్ గారు ది.29-08-2024వ తేదీన రిజిస్ట్రేషన్ నిమిత్తం గుంటూరు రిజిస్ట్రారు కార్యాలయంకు వెళ్ళి పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజులకు సంబంధించిన లింకు దస్తావేజులు అయిన ద. నెం. 1019/1954 దస్తావేజును జిరాక్స్ కాపీ తీయించుకుని రిజిష్టారు ఆఫీసులోనికి వెళ్ళి చూసుకొనగా పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులకు సంబంధించిన లింకు దస్తావేజు కనిపించడంలేదు. కావున ఎవరికైననూ పైన తెలిపిన దస్తావేజులు దొరికిన యెడల సదరు దస్తావేజులను ఈ కింద తెలిపిన అడ్రసు కు సమాచారం అందించగలరని కోరుతున్నాము.

యడ్లపల్లి కోటేశ్వరరావు,
అడ్వకేట్, గుంటూరు
ఫోన్ నెంబరు : 9397107449

బహిరంగ ప్రకటన

గుంటూరు సీటి, అనందపేట, పొన్నూరు రొడ్డు, కాపురస్తులైన షేక్ హుస్సేన్ సాహెబ్ గారి కుమారుడు అబ్దుల్ హకీమ్ సాహెబ్ గారి వద్ద నుండి సంజాయిషి పొంది యావన్మదికి తెలియజేయునది ఏమనగా

మా క్లయింట్ అయిన అబ్దుల్ హకీమ్ సాహెబ్ గారు సర్వే నెం. 58 మరియు 48 గా గల అంగలకుదురు గ్రామం నందు య. 1-10 1/2 సెంట్లు భూమిని యక్కాల రామయ్య మరియు వగైరాల వద్ద నుంచి ది.06-06-1984 తేదిన కొనుగోలు చేసి తెనాలి సబ్ రిజిష్టారు వారి కార్యాలయం నుందు ద.నెంలు. 2520/1984, 2521/1984, 2522/1984, 2523/1984, 2524/1984, 2525/1984 మరియు 2526/1984 లు గా రిజిష్టారు పొందియున్నారు. మా క్లయింట్ అయిన అబ్దుల్ హకీమ్ సాహెబ్ గారు ది.29-08-2024వ తేదీన రిజిస్ట్రేషన్ నిమిత్తం గుంటూరు రిజిస్ట్రారు కార్యాలయంకు వెళ్ళి పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజులకు సంబంధించిన లింకు దస్తావేజులు అయిన ద.నెం.లు 2687/1982, 2689/1982, 2690/1982, 2691/1982, 2692/1982, 2011/ 1981, 3294/1972, 2608/1982, దస్తావేజులును జిరాక్స్ కాపీలు తీయించుకుని రిజిస్ట్రారు ఆఫీసులోనికి వెళ్ళి చూసుకొనగా పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు లకు సంబంధించిన లింకు దస్తావేజులు కనిపించడం లేదు. కావున ఎవరికైననూ పైన తెలిపిన దస్తావేజులు దొరికిన యెడల సదరు దస్తావేజులను ఈ కింద తెలిపిన అడ్రసుకు సమాచారం అందించగలరని కోరుతున్నాము.

యడ్లపల్లి కోటేశ్వరరావు
అడ్వకేట్, గుంటూరు
ఫోన్ నెంబరు 9397107449

బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ గారి కోర్టులో

I.A. No.2055/2024 and OS No. 185/2024

Between:
Sri. Duggempudi Matan Reddy, ...Plaintiff
Vs
Sri Reddimalli Baji Sambi Reddy ..... Defendant

To:
ప్రతివాది:-
Sri Reddimalli Baji Sambi Reddy, S/o Brahmma Reddy,
Hindu, aged about 46 years,
R/o Near YSR Statute,
Gurajavolu Village, Nadendla Madnal,
Palnadu(dt), [Guntur District,]

పై నెంబరు OS.No: 185/2024 గల దావాలో మరియు సదరు దావా నందలి ఆర్డర్ 38 రూల్ 5 ఆఫ్ సిపిసి అటాచ్మెంట్ పిటిషన్ లో I.A. No.2055/2024 లో ప్రతివాది/రెస్పోండెంట్ అయిన మీరు పై కోర్టునుండి అనేక మార్లు నోటీసులు/సమన్లు పంపిననూ మీకు ముట్టక/మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసు /సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 04-10-2024వ తేదీ అయి యున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది. 04-10-2024న ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు లాయరు గారి ద్వారా గానీ హాజరై మీయొక్క వాదనకు అనుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ లేదా కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది: 04-10-2024.

ఇట్లు
సింధుకూరి నాగేంద్ర బాబు,
వాది తరపు న్యాయవాది,
నరసారావుపేట,

Suit Summons
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: TENALI
OS No:523/ 2023

Between:
Vintha Siva NagaBhushana Reddy ...Plaintiff
And
Dasari Mery Suvarna Vijaya Kumari & Another .....Defendants

To.
D-2: Rajavarapo Ankama Raju, S/o. Venkata Swami, R/o. Sivalayam Veedhi, Duggirala(Vil& Md), Guntur Dist.

పై నెంబరు దావాలో 2వప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:23-09-2024

పరిశా రవీంద్ర బాబు,
కరేటి శ్రీనివాసరావు,
చిట్టా శారద,
వాది తరపు అడ్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా.
సెల్:9848356442

NOTICE
IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
A.S.No: 114/2024

Between:
Sudha Transport Rep.by its Propritor, D.Srnivasa Rao....... Appellant/D-1
And
New India Assurance Company Ltd, Guntur Rep. by its Senior Divisional manager and Others…. Respondents

To,
R-2: M/s Naresh Kumar Exports, Chillies Merchants & Commission Agents, D.No:22-6-54, Thunuguntiavari street, Lalapet, Guntur-1

పై నెంబరు అప్పీలు దావా లో 2వరెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక సార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈపేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 20-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆరోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది: 20-09-2024

కళ్యాణం కృష్ణమూర్తి,
అప్పీలెంట్ తరపు అడ్వకేట్,
సీతారామ్ నగర్ 5వలైను,
గుంటూరు. సెల్: 94402 60914

IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (III ADDL.DISTRICT JUDGE-CUM - FAMILY COURT JUDGE) : AT NALGONDA :
I.A.No. 435 OF 2022 IN O.P.No. 320 OF 2017

BETWEEN:
Asma Parveen and others. ...PETITIONERS.
AND
Shaik Esub Mastan and others. ...RESPONDENTS.

TO
Subhash Mitra S/o Harendranath Mitra,
R/o Radhanagar Village, Post Ghuni,
Guntur District.
[Driver of Lorry bearing No.AP-24Y-0544].

Take notice that the above named Petitioners filed the above case for grant of compensation against you and the said case is posted to 17-09-2024 for your appearance.

Therefore, you are hereby informed to be present on 17-09-2024 at 10-30 a.m., in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

// BY ORDER OF THE COURT //

NALGONDA,
DT: -09-2024.

G.AMARENDAR REDDY,
Advocate, Nalgonda.

NOTICE
IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (III ADDL.DISTRICT JUDGE-CUM-FAMILY COURT JUDGE) : AT NALGONDA :
I.A.No. 07 OF 2023 IN O.P.No. 23 OF 2017

Between :
Md.Naseer....PETITIONER.
AND
Shaik Esub Mastan and others. ...RESPONDENTS.

TO
Subhash Mitra S/o Harendranath Mitra,
R/o Radhanagar Village, Post Ghuni,
Guntur District.
[Driver of Lorry bearing No.AP-24Y-0544].

Take notice that the above named Petitioner filed the above case for grant of compensation against you and the said case is posted to 17-09-2024 for your appearance.

Therefore, you are hereby informed to be present on 17-09-2024 at 10-30 a.m., in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

// BY ORDER OF THE COURT//

NALGONDA,
DT: -09-2024.

G.AMARENDAR REDDY,
Advocate, Nalgonda.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ప్రకృతి విపత్తుల సమయంలో మరింత బాధ్యతగా పని చేయాలి

వర్ష నష్టాలపై అధికారులతో ఎమ్మెల్యే శ్రీనివాసరావు సమీక్ష

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వర్షాల వల్ల వాటిల్లిన నష్టాన్ని అంచనా వేసేందుకు గురజాల నియోజకవర్గ స్థాయి అధికారులతో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురువారం సమావేశమయ్యారు. విద్యుత్, వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టం, రోడ్లు, పారిశుధ్యం తదితర అంశాలపై మాట్లాడ్డంతోపాటు నష్టంపై త్వరగా నివేదించాలని చెప్పారు. తాగునీరు కలుషితమైతే డయేరియా ప్రబలుతుందని, ఆ సమస్య రాకుండా అధికారులను అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. విద్యుత్ కోతల సమస్యలు లేకుండా చూసేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు అధికారులు, సిబ్బంది మరింత ఎక్కువ బాధ్యతతో పని చేయాలని చెప్పారు. వర్షాల వల్ల ఆదివారం 14 రైళ్లను గురజాల నియజకవర్గం మీదుగా మళ్లించారని, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా 15 వేల మందికి పైగా తాగునీరు, ఆహారం అందించామని చెప్పారు. విజయవాడలో వరద బాధితులకు నియోజకవర్గానికి చెందిన వారూ సాయం అందించినట్లు చెప్పారు. సమీక్షలో ఆర్‌డివో రవికాంత్‌రెడ్డి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి మండలం సత్తెనపల్లి-అమరావతి మార్గంలో నందిగామ సమీపంలో దెబ్బతిన్న రహదారి

వానలతో రహదారులకు గుంతలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

భారీ వర్షాలకు రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. మండలంలోని సత్తెనపల్లి - అమరావతి, సత్తెనపల్లి - రెంటపాళ్ల తదితర ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. కొన్నిచోట్ల రహదారులు కోతకు గురవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సత్వరమే రహదార్ల మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పులిచింతలకు 28,458 క్యూసెక్కులు విడుదల

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జున సాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుండి పులిచింతలకు రెండు రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా 19888 క్యూసెక్కులు, టైల్‌రేస్ ఛానల్ ద్వారా 8570 క్యూసెక్కులు, మొత్తం 28,458 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఇ వెంకటరమణ తెలిపారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 0.4078 ఎంయుల విద్యుత్ తయారైందన్నారు. సాగర్ నుంచి 29 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని, ప్రస్తుతం రిజర్వాయర్లో 75.48 మీటర్లు నీరు ఉండగా ఇది 7.006 టీఎంసీలకు సమానమని చెప్పారు.

గురువులకు ఘన సత్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తల్లిదండ్రులు జన్మనిస్తే జీవితాన్నాచ్చేది గురువులని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. టీచర్స్ డే సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా గురువారం వేడుకలు నిర్వహించారు. గురువులను ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారదా జెడ్‌పి పాఠశాలలో కార్యక్రమానికి పుల్లారావుతోపాటు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థి తడికమళ్ల మోహనరావు సొంత నిధులతో నిర్మించిన హరనాథబాబు కళావేదికను ప్రారంభించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి దేశ ప్రథమ పౌరుడిగా ఎదగడం గర్వించదగ్గదన్నారు. విద్యార్థుల్లో క్రమ శిక్షణ, అక్షరజ్ఞానం పెంపొందిస్తూ వారి నడవడికలో కీలకపాత్ర పోషించేది ఉపాధ్యాయులేనన్నారు. పట్టణ సీఐ రమేష్ కూడా ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చారన్నారు.

స్థానిక సాంఘిక సంక్షేమ హాస్టల్లో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (గర్డ్స్) ఆధ్వర్యంలో టీచర్స్ డే జరిగింది. మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ డి.చిట్టిబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ పివి సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గురువు బాధ్యత గురుతరమైనదని, ఒక ఉన్నత జాతిని తయారు చేసే అవకాశం గురువుకే ఉంటుందని చెప్పారు. అనంతవరం జెడ్‌పి పాఠశాల ఉపాధ్యాయులు కోటి రాంమోహనరావు, శ్రీ చైతన్య హైస్కూల్లో ఉపాధ్యాయులు ఉన్నవ రాజేష్, నరసరావుపేట తిలక్ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయులు తురక కుమారి, ఎంపిపిఎస్ ఈవూరివారిపాలెం ఉపాధ్యాయిని చుక్కా రత్నజ్యోతిని సత్కరించారు. డాక్టర్ చుక్కా విన్సెంట్‌పాల్, జనవిజ్ఞాన వేదిక నాయకులు డి.బుజ్జిబాబు, హాస్టల్ వార్డెన్ ఆర్.అంకమ్మరాజు, సిడిపిఒ బి.మాణిక్యరావు, సొసైటీ ఉపాధ్యక్షులు జి.యాకోబు, కార్యదర్శి పి.బుల్లిబాబు, ఎన్.దానయ్య, జె.బుల్లిబాబు, తుర్లపాడు మాజీ సర్పంచ్ వి.చంద్రం పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మనిషి తన అజ్ఞానాన్ని తెలుసుకోవడమే నిజమైన విజ్ఞానమని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మాచర్ల పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులైన ఎం.పాపిరెడ్డి, షేక్ గాలిబ్ సాహెబ్, సాధనాల వెంకటేశ్వర్లు, గాదె రామకృష్ణారావును ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు నంద నరసింహయ్య, కార్యదర్శి డి.ఎస్ నాగేశ్వరరావు, గౌస్‌మొహిద్దిన్, జయరావ్, చందర్రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్థానిక చక్రధర్ డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలేశారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ కె.సాయి మార్కొండారెడ్డి, డైరెక్టర్ ఎం.మహేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు గురవయ్య, నవీన్‌రెడ్డి, ఎన్ఎఫ్ఎస్ రాణి, జ్యోతి, లక్ష్మీ ప్రసన్న, దుర్గ, నాగవేణి పాల్గొన్నారు.

68 మంది టీచర్లకు అవార్డులు

ప్రజాశక్తి - రెంటచింతల

పల్నాడు జిల్లాలోనే 28 మండలాల్లో టీచర్స్ డే సందర్భంగా 68 మంది ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్ అవార్డులను దక్కినట్లు సత్తెనపల్లి డిప్యూటీ ఈవో ఏసుబాబు తెలిపారు. గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణబాబు ఎమ్మెల్యే అరవిందబాబు నుండి అవార్డులు అందుకున్నారు.

ప్రత్యక్షంగా కనపడే గురువు దైవంతో సమానమని, వివిధ ప్రయోగాలు విజయవంతం కావడానికి గురువులే ప్రధాన కారణమని వక్తలు కొనియాడారు. వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. సాగరమాత జూనియర్ కళాశాల, సెంట్ జోసెఫ్ హై స్కూల్, లూథరన్ బాలికల పాఠశాల,రామకృష్ణ గురుకులం, ఫాతిమా విద్యానికేతన్, ఆల్ ఫోర్స్, వివేక లిటిల్ ఏంజిల్స్, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు లో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కబడ్డీ కర్తయ్యకు అవార్డు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పల్నాడు జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డుకు జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారుడు గొట్టిపాటి కర్తయ్య ఎంపికయ్యారు. టీచర్స్ డే సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్‌హాల్లో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నుండి సన్మానంతోపాటు అవార్డును గురువారం అందుకున్నారు. కర్తయ్య గతంలో రెండుసార్లు సీనియర్ జాతీయ కబడ్డీ పోటీల్లో, మరో రెండు సార్లు సౌత్ జోన్ సీనియర్ జాతీయ కబడ్డీ పోటీల్లో, మరో రెండుసార్లు ఉస్మానియా అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో అవార్డులు పొందుకున్నారు. సౌత్ జోన్ జాతీయ కబడ్డీ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఎంతోమంది విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్ది ఉత్తమ పిఈటీగా పేరు పొందారు. కబడ్డీలో ఎన్ఐఎస్ చేసి ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్దారు. కర్తయ్య ప్రస్తుతం మాచర్ల మండలం కంభంపాడు జెడ్‌పి పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్నారు. ఆయన ఎన్నో రాష్ట్ర, జాతీయ అవార్డులను పొందారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి ఉన్నత ఆశయాలతో కబడ్డీ క్రీడ పట్ల మక్కువ పెంచుకొని ప్రముఖ క్రీడాకారునిగా, ఉత్తమ శిక్షకునిగా పెరుగాంచారు. అవార్డు అందుకున్న కర్తయ్యను పాఠశాల హెచ్‌ఎం విజయకుమారి, ఉపాధ్యాయులు రాఘవయ్య, జబ్బార్, హనిమిరెడ్డి, ప్రసాద్, రాము, సైదమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు అభినందించారు.

వరద బాధితుల కోసం సిపిఎం విరాళాల సేకరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

విరివిగా విరాళాలు ఇచ్చి విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ప్రధాన వీధుల్లో సిపిఎం ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా చలమయ్య మాట్లాడుతూ బుడమేరు వాగుకు గండి పడటంతో ఒక్కసారిగా వచ్చిన వరద విజయవాడను ముంచేసిందని అన్నారు. వరదల్లో పదుల సంఖ్యలో మరణించారని, లక్షలాదిమంది నిరాశ్రయులై కట్టుబట్టలతో ఉన్నారని చెప్పారు. వారంతా ఎవరైనా వచ్చి కాపాడతారని, ఆహారం కోసం, మంచినీళ్ల కోసం, పాల కోసం ఎదురుచూస్తున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయ నాయక్, నాయకులు పి.మహేష్, జె.రాజ్‌కుమార్, ఎం.హరిపోతురాజు, జి.మల్లేశ్వరి, ఎం.నరసింహారావు, బి.రామారావు, జి.మస్తాన్‌రావు, ఎ.వెంకటనారాయణ, షాదుల్లా, పణీంద్ర, రఫీ, భగత్ పాల్గొన్నారు.

15వ తేదీ వరకూ పర్యాటకులు రావొద్దు : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-యడ్లపాడు

భారీ వర్షాల కారణంగా కొండవీడు ఘాట్ రోడ్డుపై కొండ చరియలు విరిగిపడిన నేపథ్యంలో ఈ నెల 15వ తేదీ వరకు పర్యాటకులు కోట సందర్శనకు రావొద్దని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఘాట్ రోడ్డుతోపాటు నగరవనాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. రోడ్లు భవనాల శాఖ అధికారుల సహాయంతో ఘాట్ రోడ్డుపై పడిన కొండ చరియలు, భారీ బండ రాళ్లను తొలగించాలని జిల్లా అటవీ అధికారి రామచంద్రరావును ఆదేశించారు. ప్రమాద రహిత స్థాయిలో కొండ చరియలు దృఢంగా ఉన్నాయని నిశ్చయించుకున్న తర్వాతే పర్యాటకులను అనుమతించాలని చెప్పారు.

దెబ్బతిన్న పంటలను తక్షణమే పరిశీలించాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్

మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి, పెదనందిపాడు

. నష్టపోయిన పంటల వివరాలను వ్యవసాయ అధికారులు నమోదు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని, తక్షణం దెబ్బతిన్న పంటల పరిశీలన చేపట్టాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. గురువారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ పెదనంది పాడు మండలంలో ప్రధానంగా పత్తి, సోయాబీన్, కంది, వరి పంటలు సాగు చేశారని, వర్షాల వల్ల పల్లపు ప్రాంతాలలో పంటలు నీట మునిగాయని తెలిపారు ప్రధానంగా నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపట్టాలని కోరారు. 2019 లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆధునీకరణకు రూ.290 కోట్లు నిధులు కేటాయించారని, కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం వెంటనే ఆధునీకరణ పనులను చేపట్టి, వాగు కట్టలు పటిష్ట పరిచి, వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలన్నారు, మండలంలోని మేకల వాగు, ఇతర పంట కాలవలు మరమ్మతులు వెంటనే చేపట్టాలని కోరారు, ఈ పని సక్రమంగా చేయకపోవడంతో సాధారణ వర్షాలకు కూడా కాలవలు, వాగులు పొంగి పొలాలు ముంపుకు గురి అవుతున్నాయి అన్నారు. అదేవిధంగా సుదీర్ఘకాలంగా ఈ ప్రాంతంలో రైతులు, ప్రజల ఆకాంక్ష మేరకు గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగింపునకు అవసరమైన నిధులు వెంటనే కేటాయించి పనులు పూర్తి చేయాలన్నారు, రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలని కోరారు, జిల్లా వ్యాప్తంగా సుమారు లక్ష ఎకరాలలో పంట నష్టం జరిగిందన్నారు. వరదల ప్రభావంతో దెబ్బతిన్న వారికి నష్టపరిహారం, ఇతర కనీస సదుపాయాలు అందజేయాలి అన్నారు, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాల పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, కొత్త వెంకటశివరావు, చుక్కా యానాదులు, దేవరకొండ శ్రీనివాసరావు, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి, షేక్ షమీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిన వరదల వల్ల నష్టపోయిన రైతులు, కౌలురైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందజేయాలని రాజధాని రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.ఈశ్వరరెడ్డి, వై.శ్రీనివాసరావు కోరారు. గురువారం వారు మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల ఉండవల్లి, పెనుమాక, రాజధాని గ్రామల్లో పూలతోటలు, అరటి, కంద, పసుపు తదితర పంటలు రైతులు నష్టపోయారని తెలిపారు. వరద నీరు ఇంకా పొలాల్లో నుంచి బయటకు వెళ్లకపోవడంతో ఉన్న పైరు కూడా కుళ్లి పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అరటి గెలలు పక్వానికి రాక ముందే పండి పాడైపోతాయని చెప్పారు. రాజధాని గ్రామాల్లో సుమారు 2500 ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

దాతల చేయూత.. బాధితులకు భరోసా..

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీలో పెమ్మసాని, నాదెండ్ల, కలెక్టర్, ఇతరులు

ప్రజాశక్తి -కొల్లిపర :ప్రకృతి విపత్తు వలన భారీ పంట నష్టం వాటిల్లినదని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం కొల్లిపర మండల వరద ప్రభావిత ప్రాంతాలు అత్తలూరి వారి పాలెం వల్లభాపురం మున్నంగి కొల్లిపర హనుమాన్ పాలెం పాతబమ్మువానిపాలెం గ్రామాల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి పర్యటించారు. ముంపునకు గురైన అరటి పసుపు నిమ్మ కంద పంటలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు.రైతులను ఆదుకునేందుకు అధికారుల చర్యలను తెలుసుకున్నారు. ముంపు తీవ్రతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిత్యావసరాలు ఎంపి పెమ్మసాని, మాజీ మంత్రి ఆలపాటి పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విజయవాడ రామకృష్ణపురంలో వరద బాధితులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గురువారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా తెనాలి నుంచి 47 మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ వాహనాలను గురువారం విజయవాడకు తరలించారు. నిత్యవసర సరుకులు, ఆహార పదార్దాలు పంపిణీకు సంబంధించి తెనాలి నియోజవర్గంనుంచి వాహనాలను తరిలించారు. గుంటూరు జిల్లా సివిల్ సప్లైస్ అధికారిణి కోమలి పద్మ ఆధ్వర్యంలో వాహనాలను తరించారు. తెనాలి తహశీల్దార్ కెవి గోపాలకష్ణ, సిఎస్డిటి మూర్తి, తెనాలి నియోజకవర్గ చౌక్ డీపోల అసోసియేషన్ అధ్యక్షులు గోగిరెడ్డి వెంకట కోటిరెడ్డి, రేషన్ డీలర్లు కార్యక్రమంలో పాల్గున్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో ముంపుకు గురైన ప్రాంతాల లోని ప్రజలను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పేర్కొన్నారు.గురువారం తుళ్లూరు, తాడేపల్లి మండలం లోని వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్,ఆర్ డి ఓ పి శ్రీకర్ లతో కలసి పరిశీలించారు. రాయపూడి గ్రామంలోని మత్స్యకార కాలనీలోని వరద బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కేజీ ల బియ్యం,కేజీ కందిపప్పు, కేజీ చక్కెర, కేజీ బంగాళాదుంప, కేజి పామోలిన్ ఆయిల్ కేజి ఉల్లిపాయ లను జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే పంపిణీ చేశారు.అనంతరం కష్ణానదిలో లాంచీలో రాయపూడి పెదలంక చేరుకున్నారు. అక్కడ వరదకు దెబ్బతిన్న ఇళ్ళు,రోడ్లు, పంటలను చూశారు.స్థానికులతో మాట్లాడారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,వరద తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొన్నాక నష్టం ఏమేరకు జరిగిందో వివరాలు సేకరిస్తా మన్నారు. అందుకనుగుణంగా రోడ్లు, కాలువలు, మంచినీటి సరఫరా, అంగన్ వాడీ కేంద్రం వంటి సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. వరదల్లో చిక్కుకున్న గ్రామ ప్రజలను ఎంతో సాహసంతో సురక్షిత ప్రాంతాలకు బోటు ద్వారా తరలించిన అర్ధాని బ్రహ్మయ్య, బెమ్మడి సత్తిబాను, ధర్మాడి ఏసుబాబు లను శాలువలతో సత్కరించి పారితోషికం అందించారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాజధాని మునిగి పోయిందన్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత ఎంపిడివో శివన్నారాయణ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : వరద బాధితులకు అమరావతి, దళిత జెఎసి నాయకులు రాయపాటి శైలజ, పులి చిన్నా దుస్తులు పంపిణీ చేశారు. ఉద్దండరా యునిపాలెం పునరావాస కేంద్రంలో ఉన్న వారికి దుస్తులు అందజేయడంతో పాటు భోజన సౌకర్యం కల్పించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లిలోని సుందరయ్యనగర్, మహానాడు వరద బాధితులకు జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు, వికాస తరంగిణి గురువారం సంయుక్తంగా సుమారు 200 మందికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ విపత్కర కాలంలో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే సేవా కార్య క్రమాలు తమ వంతు బాధ్యతగా నిర్వహిస్తామని చెప్పారు.

ప్రజాశక్తి - కొల్లిపర : రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం వారి ఆధ్వర్యంలో కొలిపర మండలం తూములూరుహైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు భోజనం ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-తాడేపల్లి: అమ్మ ఫౌండేషన్ జొన్నా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉండవల్లి యువత వెయ్యి మందికి ఆహార పదార్థాలు తీసుకుని విజయవాడ సింగ్‌నగర్, బుడమేరు ప్రాంతాల్లో పంపిణీ చేశారు. భోజనం, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి మంగళగిరి : విజయవాడలో భారీ వర్షాల ముంపు గురైన ప్రాంతాలకు మంగళగిరి కి చెందిన డీబీఎన్ గ్రూపు సంస్థల చైర్మన్ దేవతి భగవన్నారాయణ ఆధ్వర్యంలో గురువారం 6000 మినరల్ వాటర్ బాటిల్స్‌ను పంపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు సంకా బాలాజీ గుప్తా హాజరయ్యారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలి రోటరీ సభ్యుల బృందం లంకగ్రామాలు కొల్లూరు, భట్టిప్రోలు వెల్లటూరు, అన్నవరపులంక, పెసర్లంక, గ్రామాల్లో పర్యటించి, భోజన పేకెట్లు, మందులు పంపిణీ చేశారు. అనంతరం కొల్లిపర మండలంలోని పాత బొమ్మువానిపాలెం, అన్నవారపులంక, ఈపూరు లంకల్లో పర్యటించి వేలాది మందికి ఆహార పొట్లాలు, మంచినీళ్ల బాటిళ్లను అందజేశారు. కొల్లిపార మండలం తూములూరు ఉన్నత పాఠశాల పునరావాస కేంద్రంలోని బాధితులకు అన్నదానం నిర్వహించారు.

ప్రజాశక్తి - కొల్లిపర: మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు టిడిపి నాయకులు శుద్ధపల్లి నాగరాజు ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నవరపు లంక గ్రామంలో 350 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు కూరగాయలు 50 బస్తాల వాటర్ ప్యాకెట్లు బిస్కెట్లు అందజేశారు.

ప్రజాశక్తి - మంగళగిరి : చేనేత కార్మికులకు వివిధ ప్రాంతాల్లో గురువారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. 24వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి అనురాధ, పాత మంగళగిరి దింపుడు బావి సెంటర్లో జరి గిన కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ పి సంజన సింహ, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆంజనేయ కాలనీలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : విజయవాడ వరద బాధితులకు తాడేపల్లి అమరావతి ఐకాన్ మహిళా బృందం ఐకాన్‌లోని వివిధ ప్లాట్ల నుంచి దుస్తులు సేకరించారు. సేకరించిన వాటిని సైజుల వారీగా విడగొట్టి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వై.సుధ, పి.విజయ, రమ్య, సంధ్యారాణి, హారిక, ప్రభావతి, స్వరూప, రమ, కుసుమ, భార్గవి, చైతన్య, హరిణి, చంద్రిక, నర్మద, శారద, పద్మజ, సుభాషిణి, శ్రీదేవి పాల్గొన్నారు.

కోల్డ్‌స్టోరేజ్ ఓనర్స్ అసోసియేషన్ సాయం

ప్రజాశక్తి-గుంటూరు : విజయవాడలో వరదల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకోవటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గుంటూరు జిల్లా కోల్డ్‌స్టోరేజ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సురేంద్రబాబు అన్నారు. గురు వారం 500 కుటుంబాలకు సరిపోయే విధంగా కొవ్వొత్తులు, దోమల నివారణ కడ్డీలు, అగ్గిపెట్టెలు తదితర అవసరమైన సామాగ్రిని విజయవాడ వరద బాధిత ప్రజలకు సిఐటియు యూనియన్ ద్వారా అందజే యాలని కోరారు. గుంటూరు జిల్లా కోల్డ్ స్టోరేజ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కె.నళినికాంత్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గత మూడు రోజులుగా విద్యుత్ లేక అవస్థలు పడుతున్న ప్రజలకు ఇవి ఎంతో ఉపయోగంగా ఉంటాయని, సిఐటి యుగా వరద బాధితులకు అన్ని రకాల సహాయ సహకారాలు అంది స్తామని తెలిపారు. కార్యక్ర మంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కొల్లా గోవిందరావు అసోసియేషన్ నాయ కులు వెలగపూడి శివ ప్రసాద్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులు తదితర సామాగ్రి అందిచేస్తున్న అసోసియేషన్ నాయకులు

సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

సీఎం రిలీఫ్ ఫండ్‌కు

పెమ్మసాని ఫౌండేషన్ రూ. కోటి విరాళం

ప్రజాశక్తి-గుంటూరు: వరద ప్రభావిత ప్రాంతాల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న బాధితుల సహాయార్థం పెమ్మసాని ఫౌం డేషన్ రూ.కోటి విరాళం అందించింది. ఫౌండేషన్ తరపున ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకి రూ.కోటి చెక్కును కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పెమ్మసాని రవిశంకర్ అందజేశారు.

కలెక్టర్ చెక్కు అందచేస్తున్న డ్వాక్రా సంఘాలు

వరద బాధితులకు పెద్దఎత్తున విరాళాలు

ప్రజాశక్తి-గుంటూరు

వరద బాధితుల సహాయనిధికి గురువారం పలు సంస్థలు పెద్ద ఎత్తున విరాళాలు అందించాయి.జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ- వెలుగు పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు రూ.50 లక్షలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ - వెలుగు పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు రూ. 30 లక్షల చెక్కులను కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి అందచేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి హరిహరనాధ్, ఎల్‌డిఎం మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇప్పటి వరకూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రూ.1లక్ష, తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ రూ.10వేలు, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ రూ.5లక్షలు, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ రూ.1,70,710 లు , నరెడ్కో రూ.10 లక్షలు, చెలికాని సీతారామయ్య ఆర్గానిక్స్ రూ.10వేలు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, రూ.5 లక్షలు, శ్రీ వేంకటేశ్వర బాలకుటీర్ రూ.1లక్ష, వివా ది స్కూల్ రూ.1 లక్ష, నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ రూ.1 లక్ష, శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ రూ.50వేలు, టాప్‌కిడ్స్ స్కూల్ రూ.1 లక్ష, స్టెమ్ స్కూల్ రూ.1 లక్ష కలెక్టర్ సహయనిధికి అందాయి.

విజయవాడ విధుల్లో జిఎంసి కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాలను పూర్వస్థితికి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు విజయ వాడలోని 62వ డివిజన్ పైపుల రోడ్డులో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. డివిజన్ పరిధిలో కేటాయించిన అన్ని ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టి, ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఈ ప్రత్యేక పారిశుధ్య పనుల్లో 100 మంది పారిశుధ్య కార్మికులు, 4 గురు కమిషనర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొంటున్నట్లు చెప్పారు.

సిఐటియు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : సిఐటియు తెనాలి డివిజన్ కమిటి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బెజవాడ వరద బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి గంధిచౌక్ మీదుగా టౌన్ చర్చ్ వరకు ర్యాలీ నిర్వహించి విరాళాలు సేకరించారు. ప్రతి దుకాణదారులు, ప్రజలు స్పందించి విరాళాలు ఇచ్చారు. కార్య క్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ నాయకులు కెబి ప్రసాద్ మాట్లాడుతూ తెనాలి ప్రజలు ఎవరికి కష్టం వచ్చినా స్పందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి, బుద్ధిస్టు సొసైటీ రాష్ట్ర నాయకులు యంద్రపాటి అశోక్ కుమార్, పి జొనేశ్, ఎం సాంబిరెడ్డి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి - వినుకొండ

పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ వినుకొండ సిడిపిఓ అనురాధ ఆధ్వర్యంలో మండలంలోని నరగయపాలెం సెక్టార్ చీకటికల పాలెం సచివాలయ పరిధిలో చాత్రగడ్డ పాడు గ్రామంలో పౌష్టికాహార వాసోత్సవాలను గురువారం నిర్వహించారు. సూపర్వైజర్ ఎం.నాగరాజు కుమారి, హెచ్ఎం వి.కేశవసూరి, ఏఎన్ఎం వి.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. తల్లులకు పౌష్టికాహారం గురించి వివరించి డెమో చేసి చూపారు. వెల్ బేబీ షో నిర్వహించి బి.వెంకట సురేంద్ర రెడ్డికి బహుమతి అందించారు. గర్భవతులకు బాలింతలకు కిశోర బాలికలకు ఏఎన్ఎం హెచ్బి రక్త పరీక్షలు చేశారు. అదేవిధంగా తల్లి పేరుతో ఒక మొక్క నాటించారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పౌష్టికాహార మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జి.అనురాధ, వి.సంధ్యారాణి, ఎస్.శారద, యాని సువర్చల, జి.అంజలి, కే.కరీమున్, సుబ్బమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

పోషకాహార మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం, ఆరోగ్యం, పోషకాహార విభాగం వారిచే నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎన్ఎఫ్ఎఫ్, మౌనిక , ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల పిల్లలకు పోషకాహారాన్ని ఏ విధంగా అందించాలి అనే విషయాల గురించి ఫ్లాష్ కార్డ్స్ ద్వారా వివరిస్తూ వంట ప్రదర్శనతో తల్లులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా ప్రకతి వ్యవసాయ అధికారిని అమల కుమారి మరియు అంగన్వాడీ టీచర్లు ఆయేషా,పార్వతి, హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎంటి వీరమ్మ తదితరులు హాజరు కావడం జరిగింది.

ఎటిఎం మోడల్ సాగులో నిరంతరాదాయం

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో ఎటిఎం మోడల్లో సాగు చేస్తున్న మహిళా రైతు జ్యోతి వ్యవసాయ క్షేత్రంను పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ ఈ ఎటిఎం మోడల్లో మొత్తం 27 రకాల పంటలు కూరగాయలు, ఆకుకూరలు, దుంపజాతి, తీగజాతి, నూనెజాతి, పూలరకాలు, వివిధ రకాల పంటలను ఒకే పొలంలో వేసి నిరంతరంగా 365 రోజులు సాగు చేయవచ్చున్నారు. ఈ మోడల్ల్లో సాగు చేసి ఆదాయాన్ని అర్జించడాన్నే ఎటిఎంమోడల్ అని పరిచయం చేశారన్నారు. ఈ విధంగా పంటలు వేయడం వలన జీవవైవిధ్యం బాగా పెరిగి అధిక దిగుబడి వస్తుందన్నారు. అంతేకాకుండా ప్రకృతి వ్యవసాయం పద్ధతులు పీఎండ్స్, గణజీవామృతం, కషాయాలు వాడడం వలన అతి తక్కువ పెట్టుబడితో ఆరోగ్యవంతమైన, అధిక ఆదాయం ఇచ్చే, భూమిని సారవంతం చేసి వ్యవసాయం చేయవచ్చని వివరించారు. ఈ సందర్శనలో ఎంటి.అంజలి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

వరద బాధితులకు చేయుత, సహకారాలు

ప్రజాశక్తి - వినుకొండ

విజయవాడను ముంచెత్తిన వరద తగ్గి వీధుల్లో, రోడ్లపై, ఇళ్లల్లో ఎటు చూసినా అడుగుల కొద్ది బురద పేరుకుపోయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక శకటాలను రంగంలోకి దించి బురద తొలగించే చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా పల్నాడు జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్ ఆదేశాల మేరకు వినుకొండ అగ్నిమాపక అధికారి బి.నాగేశ్వరరావు సిబ్బందితో కలిసి అగ్నిమాపక శకటంతో విజయవాడ వెళ్లి విస్తృత సేవలు అందిస్తున్నారు. నివాస గృహాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇళ్లని వదిలేసి వివిధ ప్రాంతాల్లో తలదాచుకుంటున్నారు. వరద నీటితో ముంచెత్తిన నివాస గృహాల్లో నీటిని పోర్టబుల్ పంపు ద్వారా పంపించి శుభ్రపరుస్తున్నట్లు అగ్నిమాపక అధికారి నాగేశ్వరరావు తెలిపారు. మూడు రోజులపాటు విజయవాడ రామకష్ణాపురం ప్రాంతంలో వినుకొండ అగ్నిమాపక సిబ్బంది ఇళ్లలో నీటిని బయటకు పంపి, బురదని శుభ్రం చేయటంతో ఇప్పటికి 84 కుటుంబాలు వారి ఇళ్లకు చేరుకున్నారని ఆయన తెలిపారు. నివాసగృహాల్లో, రోడ్లకు ఇరువైపులా అడుగుల కొద్ది పేరుకుపోయిన బురదను మంచినీటితో పంపు చేసి శుభ్రం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత మూడు రోజులుగా రామకృష్ణాపురం ప్రాంతంలో వినకొండ అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్నారని తెలిపారు. సేవలు అందిస్తున్న వారిలో తనతోపాటు సిబ్బంది ఎం.శ్రీనివాసరావు, ఎస్వి.రమణారెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, జి.రామకష్ణారావు,మహబూబ్, భాషా ఖాన్ లు రోజుకు 14 గంటలు ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశకి- సత్తెనపల్లి రూరల్

విజయవాడలోని వరద బాధితుల కోసం ఆహారం, వాటర్ బాటిల్స్ అందజేసినట్లు సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్ అన్నారు. ఈ సహాయాన్ని సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ అధికారికి గురువారం అందచేశారు. సత్తెనపల్లి న్యాయస్థానం గౌరవ న్యాయమూర్తులు సిహెచ్ వెంకటనాగ శ్రీనివాసరావు, థౌసీద్ హుస్సేన్, పి ప్రియదర్శిని ద్వారా రెవిన్యూ అధికారులకి అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల తహశీల్దారు కెఎస్.చక్రవర్తి, రెవిన్యూ సిబ్బంది సత్తెనపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు గుజ్జర్లపూడి మార్క్ రావు, పూజల వెంకట కోటయ్య ప్రభుత్వ న్యాయవాది షేక్ బాలి సైదా మండల న్యాయ సేవ అధికార సంస్థ ప్రతినిధులు బోడపాటి లక్ష్మీ కోటేశ్వరరావు, మండల న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది, న్యాయవాదులు సూరే వీరయ్య బొక్క సంగీత రావు గుజ్జర్లపూడి ఏసురత్నం రామాంజినేయులు, తవ్వ హరినాథ్ తాళ్లూరి విజయభారత్ గంపా మదన గోపాల్ మరియు కోర్టు సిబ్బంది, న్యాయవాది గుమస్తాలు పాల్గొన్నారు.

వరదముంపునకు గురైన ఇళ్లను శుభ్రం చేస్తున్న ఫైర్ సిబ్బంది

ఆహారం, వాటర్‌బాటిల్స్ రెవెన్యూ అధికారులకు అందచేస్తున్న న్యాయమూర్తులు

పత్తి సాగులో యాజమాన్య చర్యలపై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రత్తిలో గులాబీ రంగు పురుగు నివారణ ద్వారా అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ. మురళి అన్నారు. నరసరావుపేట లోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం నుండి గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారులతో గ్రామ వ్యవసాయ సహాయకులతో ప్రత్తిలో ఇటీవల కురిసిన వర్షాలతో పాటు గత కొన్నేళ్లుగా ప్రత్తి పంటను నాశనం చేస్తున్న గులాబీ రంగు పురుగు నివారణకు రైతులు చేపట్టాల్సిన తక్షణ యాజమాన్య చర్యలపై రైతులకు చేయాల్సిన సూచనలు సలహాలపై వ్యవసాయ శాఖ అధికారులకు విసి లో శిక్షణ ఇచ్చి ఆ దిశగా ప్రత్తి రైతులకు,

జిల్లా లోని విత్తన ఉత్పత్తి దారులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిసి గన్నవరం లాం ఫామ్ కీటక విభాగం శాస్త్రవేత్త జివిఎం ప్రసాదరావు గులాబీ రంగు పురుగు యొక్క ఆవిర్భావం నుండి జీవిత చక్రం గురించి వివరించారు.

నేత్రదానం పక్షోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి పెదకూరపాడు

అంధత్వంతో బాధపడుతున్న వారికి నేత్రదానం చేయడం ద్వారా చూపు కల్పించవచ్చని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వీర్నాల ఆదిత్య అన్నారు. 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను గురువారం పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు ఆస్పత్రిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ కొన్ని వేల మంది కంటి చూపు లేక చీకటిలో ఉండిపోతున్నారని వారందరికీ వెలుగులు ప్రసాదించాలంటే మరణానంతరం ప్రతి ఒక్కరు నేత్రదానం చేసి కంటి చూపు ప్రసాదించాలని కోరారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. జనచైతన్య సమితి నిర్వాహకులు షేక్ లియాఖత్ ఆలీ మాట్లాడుతూ నేత్రదానం మనిషి మరణాంతరం మరో ఇద్దరికి చూపునిస్తుందని కేవలం కంటిలోని కార్నియా పొరను మాత్రమే మరణాంతరం సేకరిస్తారని అన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,ఆరోగ్య సిబ్బంది ధనలక్ష్మి పాల్గొన్నారు.

విజయవాడ బాధితులకు మాచర్ల సాయం

ప్రజాశక్తి- మాచర్ల

విజయవాడ వరద బాధితుల సహాయార్థం బిస్కెట్లు, వాటర్ బాటిల్స్, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను పల్నాడు జిల్లా కలెక్టర్ ఆఫీస్ నర్సాపేటకు పంపినట్లు మాచర్ల తహశీల్దారు జియావుల్‌హక్ తెలియజేశారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు న్యూటన్స్ ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ జున్న శ్రీనివాస్ రెడ్డి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి, కిరాణా అసోసియేషన్ ఫ్యాన్స్ అసోసియేషన్ సహకారంతో ఈ ఆహార పదార్థాలను పంపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రామకష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి, జున్నా శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో తోటి మానవులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడమే లక్ష్యంగా ఈ సహాయం చేసినట్లు తెలిపారు. ఎంతోమంది బాధితులు తిండినీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి వారిని ఆదుకోవడానికి ఈ చిన్నపాటి సహాయం చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు టి.శ్రీనివాసరావు, ఆర్ఐ ఎన్.శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ముప్పాళ్ల ఎస్ఐగా సోమేశ్వరరావు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ముప్పాళ్ల పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా ఉయ్యూరు సోమేశ్వరరావు ఉద్యోగ బాధ్యతలు గురువారం స్వీకరించారు. వట్టిచెరుకూరు మండలం నుండి బదిలీపై ఈయన ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ హజరత్తయ్య బదిలీపై స్పెషల్ బ్రాంచికి బదిలీ అయ్యారు.

విపిసౌత్ ఎస్ఐగా మహమ్మద్ షఫీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురిసౌత్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా షేక్ మహమ్మద్ షఫీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మహమ్మద్ షఫీ క్రోసూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఇప్పటి వరకు విజయపురిసౌత్ ఎస్ఐగా పనిచేసిన పట్టాభిరామయ్య బాపట్ల జిల్లా సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహమ్మద్ షఫీని ఏఎస్ఐలు సోమ్లా నాయక్,సోమయ్య,పోలీస్ సిబ్బంది ఆహ్వానించి అభినందనలు తెలిపారు.

బెల్లంకొండ ఎస్ఐగా ఎం.రాజ

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ నూతన ఎస్ఐగా ఎం.రాజ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా పట్టణ పిఎస్‌లో పనిచేస్తున్న ఎస్ఐఎం.రాజా బదిలీపై బెల్లంకొండ ఎస్ఐగా నియమితులయ్యారు. మండలంలోని ప్రజలకు పోలీస్ వారి సేవలు సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. బెల్లంకొండ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - బెల్లంకొండ:

పిడుగురాళ్ల 132 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా ఆ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుండి 2గంటల వరకు బెల్లంకొండ కరెంట్ సబ్ స్టేషన్‌కు వచ్చే విద్యుత్ సరఫరాను ఆపివేస్తున్నట్లు ఆ శాఖాధికారులు గురువారం తెలిపారు. మండల ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

నిండా మునిగిన వరద బాధితులు

ప్రభుత్వం ఆదుకోవాలంటున్న పేదలు - రిటైనింగ్‌వాల్ నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

సుందరయ్యనగర్, మహానాడు ప్రాంతాలను ముంచెత్తిన కృష్ణానది వరద తగ్గుముఖం పట్టింది. బాధితులకు అంతులేని దుఃఖాన్ని మిగిల్చింది. ఓ పక్క వరద తగ్గిందని సంతోషం... మరోపక్క ఇళ్లల్లో ఉన్న వస్తువులన్నీ పాడైపోయి బాధతో బాధితులు ఉన్నారు. మహానాడు కృష్ణానది కరకట్ట వెంబడి 250 ఇళ్లు ఉన్నాయి. ఇందులో సుమారు 650 కుటుంబాలు నివశిస్తున్నాయి. అద్దెలకు ఉండే వారు 400 కుటుంబాలు దాకా ఉన్నాయి. కృష్ణానది వరద తగ్గుముఖం పట్టి ఇళ్లల్లో నుంచి నీరు బయటకు వెళ్లిన తరువాత ప్రజాశక్తి ఆ ప్రాంతానికి వెళ్లింది. ఎవరిని కదిలించినా హృదయ విదారకర బాధలు వినపడుతున్నాయి. రెండు రోజుల క్రితం వరద అర్ధరాత్రి చుట్టుముట్టడంతో ప్రాణాలు దక్కితే చాలని కట్టుబట్టలతో బయటకు వెళ్లామని కన్నీరు మున్నీరవుతున్నారు. వరద తగ్గిన తరువాత ఇంట్లోకి వెళ్లి చూస్తే బట్టలు కూడా నీళ్లలో తడిసి వేసుకునే పనికి రాకుండా పోయాయని బావురుమంటున్నారు. ఇళ్లల్లో కాల కృత్యాలు తీర్చుకోవడానికి కూడా వీల్లేకుండా పోయిందని మహిళలు వాపోతున్నారు. కొందరి ఇంటి ప్రహరీ గోడలు దెబ్బతిన్నాయి. వరద తాకిడికి ఇంటికి ఏర్పాటు చేసిన సిమెంట దర్వాజాలు కూడా పాడైపోయాయి. ప్రస్తుతం ఇళ్లు బాగు చేసుకోవాలన్నా, ఉండాలన్నా రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు అవుతుందని బాధితులు చెబుతున్నారు. విజయవాడ నగరాన్ని ఆసరా చేసుకుని వివిధ రకాల వృత్తులకు వెళ్లే పేదలు అద్దె తక్కువగా ఉంటుందని ఈ ప్రాంతంలో వందలాది మంది ఉంటున్నారు. సహాయ శిబిరాల్లో, బంధువుల ఇళ్లల్లో రెండు రోజుల పాటు నిద్రలేని రాత్రులు గడిపినట్లు విలపించారు. నది ఒడ్డున ఇళ్లల్లోకి ఐదడుగుల మేర నీరు రావడంతో ఇంట్లోని వస్తువులన్నీ కొట్టుకుపోయాయని వాపోతున్నారు. ప్రభుత్వం పెద్దఎత్తున ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. వరదకు తమ ఇళ్లు ముంపుకు గురి కాకుండా ఉండాలంటే విజయవాడలో నిర్మించినట్లు తాడేపల్లి మహానాడు వైపు రిటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నది వెంబడి ఇళ్లల్లో బుధవారం కూడా పొయ్యి మీద కుండ ఎక్కే పరిస్థితి కానరాలేదు.

సామగ్రి తెచ్చుకోలేకపోయాం : లక్ష్మి

వరదల్లో సర్వస్వం కోల్పోయాం. ఆ రాత్రి బతికితే చాలని బయటకు వచ్చాం. సామాగ్రి అంతా వరద నీటిలో కొట్టుకుపోయింది. వరద కష్టాలు కాళ్లు చేతుల ఆడనివ్వడంలేదు. ఏం చేయాలో పాలు పోవడంలేదు. ప్రభుత్వం పెద్దఎత్తున ఆర్థిక సాయం చేస్తేనే నిలదొక్కు కోగలం.

బాధితులకు ఆశ్రయమిచ్చిన పాఠశాలలు

పిల్లలకు పాఠాలే కాదు... ఆపదొస్తే పెద్దలను కూడా అక్కున చేర్చుకుంటామని సుందరయ్యనగర్‌లోని ప్రతిభ స్కూల్, ప్రగతి బాల విద్యాలయం వరద బాధితులకు బాసటగా నిలిచాయి. ఒక్కసారిగా వరద రావడంతో పిల్లపాపలను తీసుకుని కట్ట మీదకు వచ్చిన బాధితులకు ఈ పాఠశాలలు బాసటగా నిలిచాయి. ప్రతిభ హైస్కూల్లో 250 కుటుంబాలు, ప్రగతి హైస్కూల్లో 125 కుటుంబాలు రెండు రోజుల పాటు పునరావాసం పొందాయి. వీరికి కనీస అవసరాలైన మంచినీటితో పాటు భోజన ఏర్పాట్లు కూడా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వం అందజేసిన ఆహారాన్ని వీరికి అందేటట్లు చేశారు.

ఉచితంగా భోజన ఏర్పాట్లు

బాధితులకు సిపిఎం తన ఆపన్నహస్తాన్ని అందజేసింది. మహానాడు ఒడ్డున రెండు ప్రాంతాల్లో బాధితులకు భోజన సౌకర్యం కల్పించారు. భోజనంతో పాటు మంచినీటి కూడా సరఫరా చేయడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల నుంచి వరద బాధితులకు తగిన మంచినీటి సౌకర్యం అందడంలేదు. సిపిఎం నేతృత్వంలో భోజనంతో పాటు మంచినీరు కూడా సరఫరా చేయడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపితో పాటు అక్షయపాత్ర ద్వారా వస్తున్న భోజన ప్యాకెట్లను కూడా వివిధ ప్రాంతాల్లో టిడిపి నాయకులు అందజేశారు.

వైద్య సేవలు భేష్

మహానాడు, సుందరయ్యనగర్ బాధితులకు తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాధితులు పి.శాంతకుమారి, ఎం.అనూష, గురుకుమార్, ఎఎన్ఎం కె.అనూష్, మున్సిపల్ ఆర్ఐ ఎం.కుమార్ తమ సేవలు అందించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించడంతో పిల్లలు, పెద్దలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పందించిన వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారుల తీరును బాధితులు ప్రశంసిస్తున్నారు.

రూ.10 లక్షలు చెక్కు అందజేత

గతంలో ఎన్నడూ లేని విధంగా వరదలు ముంచెత్తడంతో సిఎం సహాయనిధికి గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కళ్లం రాజశేఖరరెడ్డి రూ.10 లక్షలు విరాళం అందజేశారు. తాడేపల్లి మండల టిడిపి నాయకులు కొమ్మారెడ్డి కిరణ్ మరో రూ.10 లక్షల చెక్కును నారా లోకేష్ ద్వారా అందజేశారు. ఇరువురికి మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు.

రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

11న గుంటూరులో జరిగే మహాసభను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

ఇప్పటంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్, తాడేపల్లి

రజక వృత్తిదారులకు రజక సంక్షేమ కార్పొరేషన్ కు విధి విధానాలు రూపొందించి, నిధులు కేటాయించి రజకుల అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ సుబ్బారావు అన్నారు. గురువారం రజక వృత్తిదారులతో కలిసి, 11వ తేదీన గుంటూరు యుటిఎఫ్ హాలులో జరుగు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎంటిఎంసీ పరిధిలోని ఇప్పటం గ్రామంలో, తాడేపల్లిలోని అపార్టుమెంట్లలో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా ఆదరణ పథకం ద్వారా రజక వత్తిదారులకు వత్తి పరికరాలు అందించాలని, 50 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి వృత్తిదారుడికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన రజక అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్‌కు విధివిధానాలు రూపొందించి, రాష్ట్ర బడ్జెట్లో బీసీ కార్పొరేషన్ కు కేటాయించిన నిధులను రజక అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ ద్వారా రజకుల అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రజకుల శ్రమకు తగిన ఫలితం అడిగిన సందర్భాలలో సాంఘిక బహిష్కరణకు గురి అవుతున్నారని అన్నారు. వృత్తి కోసం వలస వెళ్లిన పట్టణ ప్రాంతాలలో అపార్ట్మెంట్ వాచ్మెన్ కం ఇస్త్రీదారులుగా జీవనం సాగిస్తున్న వారిపై అపార్ట్మెంట్ యాజమాన్యం కమిటీలు తప్పుడు కేసులు బనాయించి, వేధింపులకు గురి చేయడం, దాడులు దౌర్జన్యాలు నిర్వహించడం దుర్మార్గమన్నారు. అపార్ట్మెంట్ వాచ్మెన్ కం ఇస్త్రీదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ రజక లాండ్రీ వృత్తిదారునికి నెలకు 250 యూనిట్లు కరెంటు ఉచితంగా మంజూరు చేసి, లాండ్రీ వత్తిదారులకు దోహదపడే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు జీవో వెంటనే మంజూరు చేయాలన్నారు. ఆదరణ 2 పథకం ప్రవేశపెట్టి పరికరాలు అందించడంతోపాటు, స్కిల్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు. సెప్టెంబర్ 11వ తేదీన గుంటూరులో జరుగు సంఘం జిల్లా మహాసభ జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కొండాయిగుంట యానాది రావు, పిన్నేపల్లి పద్మావతి, రత్నమాల, దుర్గారావు, కామేశ్వరి, పెద్ద నాగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు

ఘనంగా గురుపూజోత్సవం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక గంగానమ్మపేట తోటకూర సుబ్బారావు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన వేడుకల్లో 2023-24 విద్యాస సంవత్సరానికి అన్ని తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేరా ప్రసన్నత్ కుమార్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తొలుత వందలాదిమంది విద్యార్థులు సమక్షంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి గురుపూజోత్సవం నిర్వహించారు. అనంతరం గురువుల విశిష్టతను తెలుగు ఉపాధ్యాయులు బి ప్రకాశరావు వివరించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరయిన విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధ సారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, అకడమిక్స్ డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కె ఆర్ఎస్.ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, హాబీక్లబ్ ఇంచార్జి డాక్టర్ ఆర్.సుభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడురూరల్

స్థానిక పిఎఎస్ కళాశాల తో పాటు పలు పాఠశాలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ముద్దనశ్రీనివాసరావును రోటరీ క్లబ్ అధ్యక్షులు శివప్రసాద్. అశోక పాఠశాల చైర్మన్ లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ జి వీరరాఘవయ్యను స్టేట్ బ్యాంక్ మేనేజర్ కిషోర్, లైన్స్ మాంటిసోరిపాఠశాలలో దాసరి శేషగిరిరావును మాజీ ఎంపీపీ ముద్దన నగరాజుకుమారి, పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఆ పాఠశాలల యాజమాన్యం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

కలెక్టర్ ఆదేశాలతో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : కొలకలూరు దళితవాడ బైబిల్ మిషన్ దేవాలయం ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వర్షాలు కారణంగా దళితవాడలో డెంగీ, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు ప్రబలుతున్న పరిస్థితులను గమనించిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ జిల్లా కలెక్టర్ కు పరిస్థితులను ఫోన్ ద్వారా వివరించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి డాక్టర్ సుబ్బారావు పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. పలువురు చిన్నారులు వద్దులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గోరు వెచ్చని నీటిని తాగాలని సూచించారు. జ్వరం తగ్గనిపక్షంలో పిహెచ్సి ద్వారా వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ఈ శిబిరంలో పిహెచ్ఎన్ లక్ష్మీప్రసన్న, సూపర్వైజర్ వెంకటరెడ్డి, హెచ్ వి భాగ్యలక్ష్మీ, శోభారాణి, ఏఎన్ఎం గజలక్ష్మీ, ఆర్.జ్యోతి, శ్రీనివాసరావు, ఆశ వర్కర్స్ పి.దేవి, కె.కవిత. వి.రాజకుమారి, టి.అరుణ, జి.విజయలక్ష్మీ, ఎం. విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం స్పష్టతివ్వాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కరోనా లాంటి కష్ట సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని ఉద్దేశంతో ప్రాణాలను పణంగాపెట్టి విధులు నిర్వహించామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెనాలి టౌన్ అధ్యక్షుడు పినపాటి కొండల రాజు అన్నారు. గురువారం తెనాలిలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో కలసి శాంతియుత నిరసన తెలిపారు. స్థానిక రణరంగ్ చౌక్, సాయిబాబా గుడి మీదుగా రైల్వే స్టేషన్ వరకు ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రత్యామ్నాయ ఉద్యోగ భద్రత కావాలంటూ నిరసన ర్యాలీ నిర్వహించారు. యూనియన్ నాయకులు పినపాటి కొండల రాజు మాట్లాడుతూ ప్రభుత్వ మద్యం దుకాణాల్లోని సిబ్బందికి ప్రత్యామ్నాయంగా ఔట్సోర్సింగ్ విధానంద్వారా ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే ఉద్యోగుల కుటుంబాలకు రూ 15 వేలు ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. నూతనమద్యం పాలసీ విధానం ద్వారా నాణ్యమైన మద్యం పంపిణీ చేస్తామంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమ ఉద్యోగ భద్రతకు ఎటువంటి స్పష్టత తెలపకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో చర్చలు జరిపి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సభ్యులు డి సురేష్, పి వంశీకృష్ణ ఉద్యోగ భద్రతపై స్పష్టత కావాలని మాట్లాడారు. కార్యక్రమంలో ఎం భాస్కర్, కే శివప్రసాద్, లతీష్, గోపి, శ్రీను, భాస్కర్, అరవింద్ తదితర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గున్నారు.

స్పందించే తత్వం పవన్ కళ్యాణ్ నైజం

ప్రజాశక్తి - మంగళగిరి

సమస్యలపై స్పందించే తత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నైజం అని కాపు బలిజ సంక్షేమ సేన మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు జనసేన నాయకులు తిరుమల శెట్టి కొండలరావు అన్నారు. రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయలు, ఒక్కొక్క పంచాయతీకి లక్ష రూపాయలు చొప్పున 400 పంచాయతీలకు సొంత నిధుల కేటాయింపు, తెలంగాణ ప్రభుత్వానికి కోటి రూపాయలు విరాళంగా ప్రకటించారని అన్నారు. మొత్తం ఆరు కోట్ల రూపాయలు అందించారని తెలిపారు. రాజకీయ చరిత్రలో ఇటువంటి నాయకుడు లేడని కొనియాడారు.

విజిలెన్స్ ఎస్పీగా సూర్య శ్రావణ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు విజిలెన్స్ ఎస్పీగా డి.సూర్యశ్రావణకుమార్ గురువారం కలెక్టరేట్‌లోని విజిలెన్స్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రావణ్‌కుమార్‌ను ఆ శాఖ అధికారులు, సిబ్బంది అభినందించారు.

కిట్స్ అక్షర్‌లో ఎన్‌సిసి ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

యనమదలలోని కిట్స్ అక్షర్ కళాశాలలో గురువారం ఎన్‌సిసి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.యం.చంద్రశేఖర్, గుంటూరు గ్రూప్ ఏఒ దీపక్ శర్మ పాల్గొన్నారు.బి.టెక్ ప్రథమ సంవత్సరంలో చేరిన నూతన విద్యార్థులకు 24(ఎ)బిఎన్ ఎన్‌సిసిలో ఉన్న ఖాళీల భర్తీకి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ ఎన్‌సిసి విభాగం దేశ రక్షణలో, భద్రతలో చాలా ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపికలు నిర్వహిస్తున్న ఎన్‌సిసి అధికారులు

డిఇఒకు విరాళం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

వరద బాధితులకు యుటిఎఫ్ రూ.60 వేలు విరాళం

ప్రజాశక్తి-గుంటూరు

వరద బాధితుల కోసం యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(యుటిఎఫ్) రూ.60వేలు విరాళం అందచేసింది. గురువారం కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే గల్లా మాధవి చేతులమీదుగా విరాళం చెక్కును యుటిఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ యుటిఎఫ్ కృషిని అభినందించారు. గతంలో కరోనా సమయంలో, వరదల సమయంలో యుటిఎఫ్ పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఏఎల్.శివపార్వతి, జిల్లా కోశాధికారి యండి.దౌల్లా, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, కె.సాంబశివరావు, జి.వెంకటేశ్వరరావు, యం.గోవిందయ్య, యు.రాజశేఖర్, ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం కాజా గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం వసూలు చేసిన రూ.52 వేల నగదును సిపిఎం రాష్ట్ర కార్యాలయం ద్వారా వరద బాధితుల సహాయార్థం పంపించారు. ఆ మొత్తాన్ని రాష్ట్ర కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, బి తులసీదాసులకు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తమ్మా ప్రసాద్ రెడ్డి, గాదె మాధవరెడ్డి పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర నాయకులకు విరాళాన్ని అందజేస్తున్న నాయకులు

ఎఎన్‌యులో టీచర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గురువారం టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. గంగాధరరావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కె. రత్న షీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ స్వరూపారాణి లు కేక్ కట్ చేసి అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ సర్వేపల్లి అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రతి అధ్యాపకుడు సహకరించాలని కోరారు. రెక్టర్ రత్న షీలామణి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఆయన ముఖ్యపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆచార్య సింహాచలం మాట్లాడుతూ అధ్యాపకునిగా తనదైన శైలిలో విద్యార్థుల ఉన్నతకి కృషి చేసిన ఆయన రాష్ట్రపతిగా దేశాన్ని ముందుకు నడిపించారని పేర్కొన్నారు. వేడుకల్లో ఆర్ట్స్, సైన్సు కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య చర్లపల్లి స్వరూపారాణి ,ఆచార్య కే. వీరయ్య, దూరవిద్య కేంద్రం ఇన్చార్జి డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు, పరీక్షల ఇన్చార్జి కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, ఓఎస్డి ఆచార్య రవికుమార్, సిడిసిడిన్ ఆచార్య వీ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కామర్స్ అండ్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చల్లపల్లి స్వరూపారాణి ని వర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ సన్మానించారు.

పలు పాఠశాలల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గుంటూరులోని పలు విద్యా సంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికిక పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పురస్కారాలు అందచేసి సత్కరించారు.

విజ్ఞాన్ యూనివర్సిటీలో..

విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రసంగించారు. అనంతరం అధ్యాపకులకు నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

భాష్యం విద్యా సంస్థల్లో..

భాష్యం మెడెక్స్ ఆధ్వర్యంలో గుంటూరు మెడికల్ కాలేజి ఆడిటోరియంలో ఉపా ధ్యాయ దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ టిటికె రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు, జిజిహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వి.సుధీర్‌బాబు, భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అధ్యాపకులను సత్కరించారు.

ఆర్‌విఆర్‌లో..: ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో రిటైర్డ్ హెచ్ఎం అన్నమనేని మోహనరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఐఎస్‌టి ఛాప్టర్ కన్వీనర్ డాక్టర్ ఎం.విజయ తదితరులు పాల్గొన్నారు.

సుమేధా హైస్కూల్లో.. : స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో గురుపూజోత్సవ వేడుకల్లో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలమయ్య కాలేజీలో..:



స్థానిక సంగడి గుంటలోని చలమయ్య డిగ్రీ కాలేజిలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు, సెక్రెటరీ కర్పూరపు రామకృష్ణ ప్రభు, కమిటీ సభ్యులు కర్పూరపు సూర్యనారాయణ హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జెకెసి కాలేజిలో..

స్థానిక జెకెసి కాలేజిలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ జాగర్లమూడి మురళీ మోహన్, పాలకమండలి సభ్యులు కుప్పుస్వామి, కె.రామారావు, డాక్టర్ పి.గోపిచంద్, డాక్టర్ ఐ.నాగేశ్వరరావు, యస్.ఆర్.కె.ప్రసాద్ తదితరులు పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం అధ్యాపకులకు సన్మానం నిర్వహించారు.

కెఎల్‌పి స్కూల్లో..

డాక్టర్ కెఎల్‌పి స్కూల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పాఠశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

సెయింట్ జోసఫ్‌లో..

స్థానిక నగరం పాలెంలోని సెయింట్ జోసఫ్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రిన్సిపాల్ రెవ.సిస్టర్ సిన్సీ ఫ్రాన్సిస్ ప్రసంగించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

సెయింట్ ఆన్స్‌లో..

గోరంట్లలోని సెయింట్స్ ఆన్స్ కాలేజిలో ప్రిన్సిపాల్ రెవ. సిస్టర్ సంధ్య అధ్యక్షన గురుపూజోత్సవం వేడుకలు జరిగాయి. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల ప్రసంగించారు.

టిజెపిఎస్‌లో.. : పట్టాభిపురంలోని టిజెపియస్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా అధ్యాపకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం, ప్రిన్సిపాల్ మేజర్ ఏ.బి.పి. మనోహర్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో ట్రెజరర్ పి.కష్ణానంద్, పి.జి. ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి పాల్గొన్నారు.

విజేత హైస్కూల్లో..

స్థానిక ఏటి అగ్రహారంలోని శ్రీ విజేత హైస్కూల్‌లో గురుపూజోత్సవ వేడుకల్లో స్కూల్ డైరెక్టర్ చెరుకూరి శ్రీహరి పాల్గొని, ఉపాధ్యాయులతో కలిసి సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కె. అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో..: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జెకెసి కాలేజి స్టడీ సెంటర్, లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తమ అధ్యాపకు ఎన్.వెంకటేశ్వర్లు, డాక్టర్ జివిఆర్‌కె సాగర్, కె.వీణలను సత్కరించారు. కార్యక్రమంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ పి.గోపీచంద్, లయన్స్‌క్లబ్ పట్టాభిపురం ప్రెసిడెంట్ డాక్టర్ రాజేష్ రోషన్, సెక్రెటరీ ఎన్.అఖిల్, కేబినెట్ సెక్రెటరీ వి.సుబ్బయ్య పాల్గొన్నారు.

ఉర్దూ బాలికల హైస్కూల్లో..

స్థానిక చౌత్రా సెంటర్‌లోని ఉర్దూ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎండి.ఖాసిం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.